క్లుప్తంగా

వైవీ సుబ్బారెడ్డిని కలిసిన మారెడ్డి



వైవీ సుబ్బారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మారెడ్డి వెంకటాద్రిరెడ్డి

కొండపి: రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి వైఎస్సార్ సీపీ రాష్ట్ర యూత్ వింగ్ జోనల్ ప్రెసిడెంట్ మారెడ్డి వెంకటద్రిరెడ్డి తాడేపల్లిలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అదే విధంగా చీమకుర్తిలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని కలిసి సన్మానించారు. బూచేపల్లిని కలిసిన వారిలో భీమనాథం వెంకటరెడ్డి, నల్లపు విజయరామరాజు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రీకూర్మ జయంతి వేడుకలు



విశిష్ట అలంకరణలో శ్రీదేవి, భూదేవి సమేత తిరుమలనాథస్వామి మూలవిగ్రహమూర్తులు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని అయ్యలూరివారిపల్లె తిరుమలనాథకొండ వద్ద శ్రీదేవి, భూదేవి సమేత తిరుమలనాథస్వామి ఆలయంలో శనివారం శ్రీకూర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు రామ్మూర్తి శ్రీదేవి, భూదేవి, తిరుమలనాథస్వామి మూల విగ్రహమూర్తులకు విశిష్ట పూజలు, అభిషేకం చేశారు. ఈసందర్భంగా దేవస్థానం వద్ద అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

మాలకొండ ఆదాయం రూ.14.98 లక్షలు

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండ మాల్యాద్రి లక్ష్మీ నరసింహంస్వామి శనివారం ఆదాయం రూ.14.98,455 వచ్చినట్లు ఉప కమిషనర్ కేవీ సాగర్‌బాబు తెలిపారు. అష్టోత్తరం రూ.9,550, కుంకుమార్చన రూ.19,680, వివాహాలు రూ. 5,000, తలనీలాలు రూ.85,800, వాహన పూజలు రూ.4,680, ప్రత్యేక దర్శనం రూ.5,41,000, స్థల పురాణం రూ.540, రూం అద్దెలు రూ.31,330, కవర్లు రూ.11,100, లడ్డూ ప్రసాదాలు రూ.2,46,580, అన్నదానం రూ.5,21,595, విరాళాలు రూ.21,600 ఆదాయం వచ్చినట్లు ఉప కమిషనర్ పేర్కొన్నారు.

షైనింగ్ స్టార్స్ అవార్డుకు ఎంపిక

మర్రిపూడి: షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డులకు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఎంఈఓ ఎంపీ రంగయ్య శనివారం తెలిపారు. కాకర్ల హైస్కూల్లో ఎస్సీ విభాగం నుంచి ఉలపాటి నిహారిక 565 మార్కులు, ఎస్సీ విభాగం నుంచి రమావత్ సాయి సాత్విక్ 573 మార్కులు, కాకర్ల గ్రామంలో దీప్సిక పబ్లిక్ స్కూల్ నుంచి ఓసీ విభాగంలో మొల్లల దీప్సికా రెడ్డి 887 మార్కులు, గుండ్లపల్లి వైష్ణవి 586 మార్కులు, ఉరియా వాసు 579 మార్కులు, మన్నేపల్లి మోహన్ సాయి దివ్య 573 మార్కులు సాధించడంతో విద్యార్థులు ఈ అవార్డుకు ఎంపికైనట్లు తెలిపారు.

లింగసముద్రం: స్థానిక కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు షైనింగ్ స్టార్స్ అవార్డుకు ఎంపికైనట్లు హెచ్‌ఎం యు మాధవరావు తెలిపారు. పదో తరగతిలో కంచరగుంట మహాలక్ష్మి 586 మార్కులు, పతకమూరి సుష్మ 585 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. వీరికి ఈ నెల 9వ తేదీన నెల్లూరులోని కస్తూర్బా గార్డెన్స్‌లో జరిగే కార్యక్రమంలో రూ.20 వేల నగదు బహుమతిలో పాటు మెడల్, ప్రశంశాపత్రం అందజేస్తారని చెప్పారు. విద్యార్థులను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



కనిగిరి ఈద్గా వద్ద ప్రత్యేక నమాజు, దువాలో దద్దాల నారాయణ యాదవ్, చైర్మన్ గఫార్, నేతలు



ఈద్గా వద్ద బయాన్ చేస్తున్న ముఫ్తి కలాం

కనిగిరిరూరల్: బక్రీద్ (ఈద్ అల్ అద్‌హా) పర్వదినాన్ని శనివారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పండుగ సందర్భంగా ముస్లింలంతా కొత్త దుస్తులు ధరించి స్థానిక దర్గా మసీదు (చిన మసీదు) వద్దకు చేరుకుని అక్కడి నుంచి దైవ ప్రవచనాలు చదువుతూ కనిగిరి పెదచెరువు వద్ద ఉన్న ఈద్గా వద్దకు వెళ్లి ప్రత్యేక నమాజు చేశారు. ఈద్గా వద్ద ముఫ్తి అబ్దుల్ కలాం మాట్లాడుతూ దైవ ప్రవక్త ఇబ్రహీం.. భగవంతునిపై తనకున్న దైవ భక్తిని చాటేందుకు తన ఒక్కగానొక్క కుమారుడైన ఇస్మాయిల్‌ను త్యాగం చేసేందుకు సిద్ధపడిన ఓ ఆధ్యాత్మిక ఘటనను గురించి వివరించారు. దీనికి ప్రతీకగా మొదలైన ఖుర్బానీ సాంప్రదాయం గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ దైవం కోసం పవిత్రమైన త్యాగం చేయడానికి సిద్ధం కావాలనే సందేశాన్నిచ్చారు. 'బయాన్' తర్వాత 'ముఫ్తి' అబ్దుల్ కలాం బక్రీద్ ప్రత్యేక నమాజులు చదివించారు. ఎంతో నిష్టగా దువా చేశారు. అనంతరం ముస్లింలు చిన్న పెద్ద, పేద, ధనిక తేడా లేకుండా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. పట్టణంలో అలీ మసీద్‌లో కూడా బక్రీద్ ప్రత్యేక నమాజులను ముస్లింలు చదివారు.

ప్రత్యేక ప్రార్థనల్లో దద్దాల

ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక నమాజ్, దువాలో వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. అల్లాహ్ కృపతో సర్వ మానావళికి మంచి జరగాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ జాలి, దయ, దాతృత్వం, సేవాగుణం కల్గి ఉండాలని కాంక్షించారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్‌గఫార్, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, పార్టీ వలంటరీ విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాయబ్ రసూల్, పార్టీ మైనార్టీ నాయకులు ఎస్‌కే ఖాశింసా, ఎస్‌కే రహీం బాష, ఎస్‌కే కరీముల్లా, షంషీర్ బాషా, ఎస్‌కే కరీం, ఎస్‌కే నాగూర్‌వలి, ఎస్‌కే రహిమాన్, దాసరి మురళీ, పార్టీ రాష్ట్ర, జిల్లా కార్యదర్శులు ఆవుల భాస్కర్‌రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, పల్నాటి భాస్కర్‌రెడ్డి, గొబ్బిళ్ల శ్రీను, పాలక సిద్దారెడ్డి, ఈర్గ శ్రీను తదితరులు పాల్గొన్నారు. నమాజు అనంతరం డాక్టర్ నాయబ్ రసూల్ ఇంట్లో ఇచ్చిన తేనేటి విందులో దద్దాల నారాయణ యాదవ్, నేతలు పాల్గొన్నారు. దేవాంగనగర్, శంఖవరం, చింతపాలెం, ఏరువారిపల్లి, తాళ్లూరు, గుడిపాడు, బడుగులేరు, తురకపల్లి, గురువాజీపేట తదితర గ్రామాల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి.

సీఎస్‌పురం(పామూరు): మండలంలో బక్రీద్ పర్వదినాన్ని ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. త్యాగానికి ప్రతిరూపంగా నిర్వహించుకునే ఈ పండుగను పురస్కరించుకుని ముస్లింసోదరులు ఉపవాస దీక్షతో స్థానిక డీజీపేట రోడ్డులోని ఈద్గా ప్రాంగణంతోపాటు డీజీపేట, కోవిలంపాడు మసీదుతోపాటు మండలంలోని పలుగ్రామాల్లోగల మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మతపెద్ద మజ్ను దైవ సందేశాన్ని అందించారు. త్యాగానికి, సేవానిరతికి బక్రీద్ పండుగ ప్రతీక అని వివరించారు. ప్రార్థనల అనంతరం ముస్లింలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుని పేదలకు ఆర్థికసాయం చేశారు.

టంగుటూరు: మండలంలో బక్రీద్ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక ఫైర్ స్టేషన్ పక్కన ఉన్న ఈద్గా వద్ద నమాజ్ చదువుకున్నారు. ఇబ్రహీం ప్రవక్త త్యాగానికి, ప్రవక్తల గురించి ముస్లింలకు మత పెద్దలు బోధించారు.

సింగరాయకొండ: మండలంలో బక్రీద్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా దర్గాల వద్ద మత పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్థానిక ఈద్గామిట్ట, సోమరాజుపల్లి పంచాయతీ పకీరుపాలెం దర్గా వద్ద భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. తరువాత ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

పామూరు: బక్రీద్ పర్వదినాన్ని మండలంలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. త్యాగానికి ప్రతిరూపంగా నిర్వహించుకునే ఈ పండుగను పురస్కరించుకుని ముస్లింలు ఉపవాస దీక్షతో స్థానిక సీఎస్ పురం రోడ్డులోని ఈద్గా ప్రాంగణంలో, విరువూరు రోడ్డులోని పెద్ద మసీదుతో పాటు మండలంలోని పలు గ్రామాల్లోని మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఇమామ్ (మతగురువు) ముస్లింలు తోటివారిపట్ల స్నేహభావంతో మెలగాలని, ఇతరులకు శక్తికొలది సాయమందిస్తూ ఆదర్శంగా నిలవాలని సూచించారు. సీఐ ఎం భీమానాయక్, ఎస్సై టి.కిషోర్‌బాబులు ముస్లింలకు ఈద్గా వద్ద శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్.సెంట్రింగ్ చాంద్‌బాషా, కో ఆప్షన్ సభ్యుడు నాయబ్‌రసూల్, షేక్.ఖాదర్‌బాషా, ఎంపీటీసీ షేక్.అబ్దుల్, అబ్దుల్ ఖాదర్, థమ్సప్ మహబూబ్‌బాషా, చినహాజీ, అమీరా, ముజావర్ ఖాజామొహిద్దీన్, ఎంఏటీ నాయబ్‌రసూల్ పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మండలంలో బక్రీద్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ముస్లింలు వాలిచర్ల, నందనవనం, హనుమంతునిపాడు, జమాన్‌ఖాన్‌పల్లి, వీరరాంపురం, కొండారెడ్డిపల్లి ,లింగంగుంట్ల గ్రామాల్లో ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత గురువు దైవ సందేశాన్ని అందించారు. ప్రార్థనల్లో ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉలవపాడు: త్యాగాలకు ప్రతీక బక్రీద్ అని మౌలానాలు సందేశమిచ్చారు. మండలంలో బక్రీద్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉలవపాడులోని ఈద్గా వద్ద జరిగిన వేడుకల్లో మౌలానాలు తమ సందేశం ఇచ్చారు. పేదలకు దానధర్మాలు చేయాలనే గొప్ప ధ్యేయంతో ఏర్పాటు చేసిన పండుగ బక్రీద్ అన్నారు. ముస్లింలకు సందేశం ఇచ్చిన అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రామాయపట్నం, చాకిచర్లలో కూడా బక్రీద్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు.



ఉలవపాడులో బక్రీద్ వేడుకలు



సింగరాయకొండ ఈద్గామిట్ట దర్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



టంగుటూరులో ఈద్గా నమాజు చదువుతున్న ముస్లింలు



సీఎస్‌పురం ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు



వాలిచర్ల ఈద్గా వద్ద ముస్లింల ప్రార్థనలు



ఈద్ ముబారక్ తెలుపుకుంటున్న చిన్నారులు

వైభవంగా ధ్వజారోహణం



ధ్వజారోహణంలో పంపిణీ చేస్తున్న గరుడ ప్రసాదం



ధ్వజస్తంభానికి పాడిగుడ్డ కడుతున్న ప్రధాన అర్చకులు


- చంద్రప్రభ వాహనంపై దర్శనమిచ్చిన నారసింహుడు

సింగరాయకొండ: పురాణ ప్రసిద్ధి చెందిన పాతసింగరాయకొండ వరాహలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో ముఖ్య ఘట్టమైన ధ్వజారోహణం వైభవంగా సాగింది. వేదపండితుల మంత్రోచ్చరణ మధ్య ముందుగా పాడిగుడ్డను ఊరేగించి తరువాత ధ్వజస్తంభాన్ని ఆవిష్కరించి ధ్వజారోహణం నిర్వహించారు. అర్చకులు స్వామి గరుడ ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. ఈ ప్రసాదానికి ఒక ప్రత్యేకత ఉంది. ప్రసాదం తిన్న మహిళలకు సంతానం లేని వారికి సంతానం కలుగుతుందని, అనారోగ్యంగా ఉన్న వారు ఆరోగ్య వంతులవుతారని, తమ కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం. గరుడ ప్రసాదం కోసం మహిళలు, పురుషులు దూరప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. రాత్రికి స్వామి వారు చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్‌దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రికి హంస వాహనం పై స్వామి వారు దర్శనమిస్తారని ఆలయ కార్యనిర్వహణాధికారి పి. కృష్ణవేణి వివరించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఉదయగిరి వెంకట లక్ష్మీ నరసింహాచార్యులు, ఉదయగిరి లక్ష్మీ నరశింహాచార్యులు, యాజ్ఞికం ఉదయగిరి వెంకట సుదర్శనాచార్యులు పాల్గొన్నారు.



చంద్రప్రభ వాహనంపై లక్ష్మీ నరసింహస్వామి

కనులపండువగా గ్రామోత్సవం



హనుమంత వాహనంపై విశిష్ట అలంకరణలో వేణుగోపాలస్వామి ఉత్సవమూర్తి

పామూరు: స్థానిక రుక్మిణి, సత్యభామా సమేత శ్రీమదన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు శనివారం ఈఓ శ్రీగిరిరాజు నరసింహబాబు, ఉభయదాత సోమిశెట్టి నారాయణ ఆధ్వర్యంలో ఆలయంలోని స్వామివార్ల మూలవిగ్రహ, ఉత్సవమూర్తులకు అర్చకులు నారాయణం సత్యబాబు, గోపీస్వామిలు విశిష్ట పూజలు చేశారు. రాత్రికి హనుమంత వాహనంపై స్వామి గ్రామోత్సవం కనులపండువగా సాగింది. కార్యక్రమంలో శోమిశెట్టి మాల్యాద్రి, భక్తులు పాల్గొన్నారు.



స్వామివారి గ్రామోత్సవం

బదిలీల్లో గందరగోళం

- ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లకు సీనియారిటీ ప్రకారం చూపించని పోస్టులు
- దీనిపై విద్యాశాఖ కమిషనర్‌కు ఫిర్యాదు

కందుకూరు రూరల్: ఉపాధ్యాయులు బదిలీల్లో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఉమ్మడి ప్రకాశం జిల్లా కింద జరుగుతున్న ఆన్‌లైన్ బదిలీల్లో టెక్నికల్ సమస్యలు కారణంగా సీనియారిటీ ప్రకాశం పోస్టుల చూపించడం లేదు. ఇందులో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (ఎస్ఏ(పీఈ)) పోస్టులు సీనియారిటీ ప్రకారం చూపించకపోవడంతో ప్రధాన్యత ప్రకారం రావాల్సిన పోస్టులు రాకుండా ఎక్కడెక్కడో పోస్టులు చూపించాయి. ఉదాహరణకు లింగసముద్రం మండలం మొగిలిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఏ పీఈగా పని చేస్తున్న కె.రవీంద్ర సీనియారిటీ లిస్ట్‌లో మూడో స్థానంలో ఉన్నారు. ప్రాధ్యానత ప్రకారం రవీంద్రకు కందుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పోస్టు కేటాయించాలి. కానీ 9వ స్థానంలో ఉన్న వ్యక్తి అలార్ట్ చేశారు. అదే విధంగా రెండో స్థానంలో ఉన్న పి.శ్రీనివాసరావుకు రావాల్సిన స్థానంలో 34వ స్థానంలో వ్యక్తికి అలార్ట్ చేశారు. ఈ సమస్యకు ఆన్‌లైన్ వెబ్ ఆప్షన్లే కారణమని వారు చెప్తున్నారు. ఇది ఇలా ఉంటే ప్రధాన్యత పోస్టులు (దీర్ఘకాలిక వ్యాధులు, సర్జరీలు) జరిగిన వారికి ప్రత్యేకంగా పోస్టులు చూపించాలి. కానీ వ్యాయామ ఉపాధ్యాయులకు ఆ ఆప్షన్ చూపించడం లేదు. ఆ ఆప్షన్ చూపించకపోగా జనరల్‌లో కూడా సీనియారిటీ ప్రకాశం పోస్టులు చూపించకపోవడంతో వీరు నష్టపోతున్నారు. దీనిపై ఐటీ సెల్ అధికారులకు, డీఈఓకు ఫిర్యాదు చేసినప్పటికి స్పందనలేదు. దీంతో విద్యాశాఖ కమిషన్ ఫిర్యాదు చేశారు. వెబ్ ఆప్షన్‌ల్లో మార్పు చేసి న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

ప్రతి హామీని అమలు చేస్తాం

- రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

కందుకూరు: దేవదాయశాఖ ద్వారా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని గత ఏడాది పాలనా కాలంలో అమలు చేశామని రాష్ట్ర దేవదాయ, ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. నియోజకవర్గంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో శనివారం పాల్గొన్నారు. అంకమ్మతల్లి దేవాలయ ఆవరణలో నిర్మిస్తున్న షాపింగ్ రూమ్‌లకు, ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో కాంప్లెక్స్‌కు భూమిపూజ చేశారు. అనంతరం వలేటివారిపాలెం మండలంలోని చుండి-గాంధీనగర్ మధ్య నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభించారు. మాలకొండ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని అక్కడ డార్మిటరీ, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కందుకూరు గ్రామదేవత అంకమ్మతల్లి ఆలయ పునర్నిమాన పనులు త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. మాలకొండ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్ పాల్గొన్నారు.



అంకమ్మతల్లి దేవాలయం వద్ద షాపింగ్ రూమ్‌లకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల్లో సత్తా



ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు

కొండపి: ఇంటర్మీడియెట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో జిల్లా ప్రథమ స్థానం సాధించినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ ఇంటర్ కళాశాల స్థాపించిన నాటి నుంచి ఇప్పటివరకు ఇదే అత్యధిక ఉత్తీర్ణత శాతం అని తెలిపారు. సీనియర్ ఇంటర్ ఫలితాలలో 94 మంది విద్యార్థులు హాజరుకాగా 92 మంది ఉత్తీర్ణులై 98 శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. జూనియర్ ఇంటర్ పరీక్షలకు 102 మంది విద్యార్థులు హాజరు కాగా 93 మంది ఉత్తీర్ణత సాధించారని ఉత్తీర్ణత శాతం 91.2 నమోదైందన్నారు. జూనియర్ బైపీసీలో కుంచాల ప్రవళిక 432 మార్కులు, మోరపాకల దివ్యశ్రీ 429 మార్కులు, పసుమర్తి హెప్సిబా 427 మార్కులతో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారని తెలిపారు. జూనియర్ సీఈటీలో షాదుల్లా 471, చింతగుంట్ల డేవిడ్ జూనియర్ ఎంపీసీలో 430, జాషువా జూనియర్ ఎంపీసీలో 409 మార్కులతో ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాలు సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ ఎం. వెంకటేశ్వర్లు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

ఊరించి వెళ్లిన వర్షం

ఉలవపాడు: ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలకు వర్షం ఊరించి వెళ్లిపోయింది. శనివారం సాయంత్రం వేడి గాలులు తగ్గి ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమైంది. నల్లటి మేఘాలు కమ్ముకుని చల్లటి గాలులు వీచాయి. కేవలం 20 నిమిషాల పాటు మాత్రమే వర్షం కురిసింది. వాతావరణం కాస్త చల్లబడింది. మరోవైపు మామిడి రైతులు మాత్రం వర్షం పడకుండా ఉంటేబాగుండని కోరుకుంటున్నారు. కానీ ప్రజలు మాత్రం ఉక్కపోత, వేడి గాలులకు అల్లాడిపోతున్నారు. ఈ సమయంలో కురిసిన వర్షం కాస్త ఊరట నిచ్చింది.

వైఎస్సార్ సీపీ మండల కమిటీ నియామకం

కొండపి: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కమిటీలను పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది. పార్టీ ఉపాధ్యక్షులుగా పారెళ్ల అజయ్ బాబు, రావెళ్ల రాజీవ్ చౌదరి, జనరల్ సెక్రటరీలుగా బి.సుబ్బారావు, పి.శంకర్ రెడ్డి, కె.వెంకటనారాయణ, పి.మధుసూదన్‌రావు, సెక్రటరీలుగా సీహెచ్ బ్రహ్మారెడ్డి, ఎల్ మాల్యాద్రి, ఎ.యేసు వర్దన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బి.లింగయ్య, ఎం.వెంకటేశ్వరరెడ్డి, వి.ప్రసాద్, పి.సుబ్బారావు, సీహెచ్ శ్రీనివాసరెడ్డి, జి.రమణారెడ్డి, ఎం.నారాయణ, ఎం.కొండయ్య, సి.వెంకటేశ్వర్లు, ఎం.తిరుపతి రెడ్డి, ఎం.సుబ్బారావు, ఎస్.వెంకటనర్సు, పి.శ్రీనివాసరావు, పి.రంగయ్య, ఎం.గోవిందయ్య, వి.మధుసూదన్‌రెడ్డి నియమితులయ్యారు.